## దోమలు

4వ పేజీ కొరవ

జాస్తిగా వుంది. దర్గామిట్ట, అయ్యప్పగుడి, చంద్రమౌళినగర్, పొదలకూరురోడ్డు, వైంగళరావునగర్, గాంధీనగర్‌లలో చీకటి పడకముందే దోమలు విజృంభిస్తున్నాయి. టార్టాయిస్, జెట్, ఆల్ అవుట్ లిక్విడ్స్‌కు దోమలు అలవాటుపడిపోయాయి. మార్కె ట్‌లో ప్రస్తుతం వచ్చి వున్న ఘాటైన మస్కిటో కాయిల్స్ వల్ల జనం శ్వాసకోశ వ్యాధుల బారినపడే అవకాశాలు ఎక్కువ య్యాయి. ప్రతి ఇంట్లో దోమల నిర్మూలన మందులు నిత్యావసరమైపోయాయి. మున్సిపల్ యంత్రాంగం వైఫల్యం వల్లే ప్రజలు ప్రతి నెల కోటి రూపాయల విలువ చేసే దోమలను తరిమే మందులు కొనాల్సి వస్తూంది. టౌన్‌లోని విజృంభించిన విషజ్వరాలు, మెదడువాపు, డెంగ్యూ జ్వరాలకు దోమలే కారణం. ఈగలు, దోమల నిర్మూలనకు 23తేది జరిగిన ప్రత్యేక మునిసిపల్ సమావేశంలో 6లక్షల 50వేల రూపాయలు ఖర్చు చేయాలని మునిసిపల్ పాలకవర్గం తీర్మానించింది. ఈ నిధులను నిజంగా దోమల నిర్మూలనకు వాడితే పట్టణ ప్రజలు రాత్రిపూట కంటి నిండా నిద్రపోగలుగుతారు.

...నని, ఆయన ముచ్చటగా మాట్లాడుతుంటే మారు మాట్లాడ లేకపోయినట్లు చెప్పింది. ఎప్పుడైనా తీరిక చేసుకొనివెళ్లి అమీర్‌ఖాన్‌ను కలుస్తానంటుంది.

## చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

ఇష్టం లేదు. అందువల్ల ఇందును వది లెయ్యమని సింహాద్రిని కోరుతాడు. సింహాద్రి అంగీకరించడు. తన మాట కాదన్నందుకు వర్మ, సింహాద్రిని ఇంటి నుంచి తరిమేస్తాడు. ఈ సందర్భంలో ప్రేమాభిమానాలు తెగిపోతాయి. వర్మ స్వార్థం, సింహాద్రి నిస్వార్థం వెల్లడవుతాయి. ఇక్కడ మళ్లీ కథ మరో మలుపు తిరుగుతుంది. కథనం నేర్పుతో మారిన కథ తీరు తీవ్రమైన భావప్రకటనకు అవకాశం కలిగించింది.

సింహాద్రి, ఇందును వదలడు. అందుకు కథలో బలమైన కారణం చూపబడింది. ఆమెకు మతిస్థిమితం లేదు. దానికి కారణం రైల్లో ప్రయాణిస్తున్న ముఖ్యమంత్రిని ఇందు తండ్రి చంపాలనుకుంటాడు. అది తెలుసుకున్న సింహాద్రి తప్పని పరిస్థితుల్లో ఇందు తండ్రిని హత్యచేస్తాడు. అది కళ్లారా చూసిన ఇందు, సింహాద్రిపై కక్ష బూనుతుంది. కాని తండ్రి చావును చూసిన ఇందు షాక్ తిని మతి కోల్పోతుంది. అప్పటి నుంచి సింహాద్రి, ఇందుకు సంరక్షకుడుగా నిలుస్తాడు. సింగమలైగా మరో రూపంలో సంచరిస్తుంటాడు. చిత్రంలో ఫైటింగులుండాలి కాబట్టి భాయ్‌సాబ్ (ముఖేష్ రుషి) అనే విలన్‌ను ప్రవేశపెట్టారు. తన విరోధిగా వున్న సింహాద్రిని హతమార్చేందుకు విలన్ తన మనుషులను పంపుతాడు. అక్కడ జరిగిన ఫైటింగుల్లో ఇందు తలకు దెబ్బ తగలటంతో, ఆమె మతి సరిపడుతుంది. తన తండ్రిని చంపిన సింహాద్రిని చంపేందుకు ప్రయత్నిస్తుంది. ఈ సన్నివేశం ఊహకందని విధంగా ఏర్పడి ఆలోచింపజేస్తుంది. ఇందు పాత్రను చాలా కీలకమైన పాత్రగా నిలుపుతుంది. చివరన సింహాద్రి విలన్లను హతమారుస్తాడు. ధర్మ సంస్థాపన జరుపుతాడు. నాజర్ గొప్పగా నటించాడు. భూమిక, అంకితలు బాగా నటించారు. కీరవాణి సంగీతం, పాటలు, విశ్వనాథ్ మాటలు, రత్నం కెమెరా చిత్రానికి ఆయువుపట్టు. కామెడి పేసరంతే, చిత్రం ఆద్యంతం ఆసక్తికరం.



రోటరీ క్లబ్ సౌత్ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలను రోటరీ గవర్నర్ భాస్కరరెడ్డి నుంచి స్వీకరిస్తున్న ఎమ్వీ సుబ్బారెడ్డి. మధ్యలో అంకయ్య చౌదరి వున్నారు.

## గంజాయ్

4వ పేజీ కొరవ

క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ భరత్‌కుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సీనియర్ సివిల్ జడ్జి మురళి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. సుబ్బారెడ్డి విద్యాపరమైన కృషే కాకుండా, జిల్లా వ్యాప్తంగా లెక్కలేని ఉచిత వైద్య శిబిరాలు స్వంతంగా ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డారు. క్లబ్ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం రోజే సుబ్బారెడ్డి మంచి తనం బయటపడింది. క్లబ్ పెన్న తీరంలో నిర్మిస్తున్న ఆధునిక శ్మశాన వాటికకు ఆయన బాధ్యతల స్వీకరణోత్సవానికి వచ్చిన పలువురు 50వేలు విరాళంగా ప్రకటించారు. క్లబ్ అధ్యక్షునిగా సుబ్బారెడ్డి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుకొంటున్నాం.

## నెంబర్‌వన్‌లు

4వ పేజీ కొరవ

పాలు చిన్న పిల్లలు ముట్టడమే లేదు. పెద్దాస్పత్రిలో 240 పడకలున్నాయి. ఆస్పత్రిలో డైనింగ్ హాల్ లేదు. వళ్లు కాలిన రోగులు, అంటు వ్యాధిగ్రస్తులు తమవార్డుల్లో భోజనం చేయలేక పోతున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు సరఫరా చేసే భోజనానికి బడ్జెట్ పెంచడం తోపాటు, శుచికర భోజనం పెట్టి ఆకలిబాధ నుంచి విముక్తులను చేయాలి.

## పొత్తిళ్లు

9వ పేజీ కొరవ

నవ్వులోని అందం తనకిష్టమంటుంది. అన్నింటికి మించి ఆయనలో ఆకర్షణ వుంటుందంది. లగాన్ చిత్రం చూశాక ఆయనపై ఇంకా అభిమానం పెరిగినట్లు చెప్పింది. ఇంటర్ క్లాస్ చదువుతున్నప్పుడు ఒకసారి అమీర్‌ఖాన్‌తో కలసి మాట్లాడా




# పరిశుభ్రత పాటిద్దాం! అంటువ్యాధుల నుండి రక్షించుకుందాం!

**మెదడు వాపు, మలేరియా, ఫైలేరియా, దద్దుర్లు మరియు డెంగ్యూ ఫీవరు మొదలగు వ్యాధులు దోమకాటు వలన సంభవించును**

## పాటించవలసిన జాగ్రత్తలు

దోమతెరలు వాడడం, మస్కిటో కాయిల్ వెలిగించడం, మురుగునీటి గుంటలను పూడ్చి శుభ్రంగా ఉంచుకోవడం, పందులను నివాసప్రాంతాలకు 5 కి.మీ దూరంగా వుంచడం, మొదలగు పద్ధతులను అవలంభించడం ద్వారా దోమల బారినపడకుండా రక్షించుకోవచ్చు.

వైద్య సిబ్బందిచే ఇండ్లలో, పశుపాకలలో 'మలేథియాన్' మందును చల్లించుకోవాలి.

పట్టణాలలో, గ్రామాలలో ఉన్న డ్రైనేజి కాలువలలో నీరు నిల్వ వుండకుండా శుభ్రం చేసి నీరుపారేటట్లు చూడాలి. పనికి రాని మొక్కలను ఇండ్లచుట్టూ లేకుండా తీసివేయాలి.

దోమలు నాశనానికి, దోమల వృద్ధి చెందే నీళ్లలో బైటెక్స్ లార్విసూడ్ స్ప్రే చేయడం మరియు కిరోసిన్‌గాని, పనికిరాని ఇంజన్ ఆయిల్‌నుగాని మురికి నీళ్లలో వేయాలి.

## అతిసారవ్యాధి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

* తీవ్ర వేసవి వలన నీటి కొరత ఏర్పడి నీటిలో కాలుష్య శాతం పెరిగి అతిసార వ్యాధికి దారి తీస్తుంది. అలాగే వర్షాకాలంలో నీటి కాలుష్యం జరిగే అవకాశం వున్నందు వలన.
* ప్రజలందరు త్రాగునీటిని వడకట్టి మరగకాచి చల్లార్చి త్రాగవలెను.
* లేదా త్రాగునీటిని శుభ్రపరచడానికి ఒక బిందె (20-25లీటర్ల) నీళ్ళలో ఒక క్లోరిన్ బిళ్ళవేసి కనీసం అరగంట ఆగి ఆ నీటిని త్రాగుటకు వాడవలెను.
* ఈ క్లోరిన్ బిళ్ళలు ప్రతి ఆరోగ్య కార్యకర్త వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ ఉచితంగా దొరుకుతాయి.
* అతిసారం సోకినచో వెంటనే ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావకం తీసుకోవాలి. ఈ ద్రావకం ఏ రోజు తయారు చేసింది అదే రోజు త్రాగాలి.
* నియంత్రణ కానిచో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళాలి.
* పైపుల ద్వారా నీటి సరఫరా ఉన్న చోట్ల నీటిపైపులు, మురుగుకాలువలలో వెళ్లకుండా చూడాలి. ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తేవాలి. చేదబావులు, చేతిబోర్ల ద్వారా త్రాగునీరు తీసుకొనే చోట్ల ఆ బావులు చుట్టూతా మురుగునీరు నిల్వకుండా చూసుకోవాలి. ఆ బావులకు, బోర్లకు చుట్టూతా ప్లాట్‌ఫారమ్‌లు ఉండేటట్లు చూసుకోవాలి.
* మల విసర్జన తర్వాత, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి.
* త్రాగునీటి బిందెలో నుంచి నీరు తీసుకోవడానికి జాడ గిన్నెలను ఉపయోగించాలి. చేతులు, గ్లాసులు ముంచకూడదు.
* తినే ఆహారంపై మూతలు వుంచాలి. నిల్వ వున్న ఆహారాన్ని, బాగా మగ్గిన పండ్లను తినరాదు.
* వివాహాలు, విందులలో ఆహార పదార్థాల గూర్చి, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.
* రోడ్లపై అమ్మే ఐస్‌ఫ్రూట్‌లు తినడం మాని వేస్తే మంచిది.
* రోడ్లపై తోపుడు బండ్లపై తయారయ్యే చెరుకురసాలు, డ్రింకులు త్రాగకుండా ఉంటే మంచిది.
* ఈగలు, దోమల నుండి రక్షణలేని దుకాణాలలోని తినుబండారాలను తినకుండా ఉంటే మంచిది.

## వ్యాధుల లక్షణాలు

విపరీతమైన జ్వరం, తలనొప్పి, వాంతులు, అపస్మారక స్థితి, మానసిక ఆందోళన, అతిసారము.
వ్యాధి సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని చికిత్స పొందాలి.



**కమీషనర్, నెల్లూరు మునిసిపాలిటీ, నెల్లూరు.**

**తాళ్ళపాక అనురాధ**
చైర్‌పర్సన్, నెల్లూరు మునిసిపాలిటీ

# ఆప్త మిత్రునికి అశ్రు నివాళి...!



నిరాడంబరుడు, స్నేహశీలి
నాకు ఆత్మబంధువు
**కాటంరెడ్డి వెంకటరామిరెడ్డి**
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని
భగవంతుని ప్రార్థిస్తూ....

**సామంతు గోపాలరెడ్డి**
నెల్లూరు.

ROOPA ADS, Ph:2323485

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore